# TELUGU

***(Maximum Marks : 100)***
***(Time allowed : Three hours)***

*(Candidates are allowed* ***additional 15 minutes*** *for* ***only*** *reading the paper. They must NOT start writing during this time.)*

---

*Answer questions* ***1, 2*** *and* ***3*** *in Section* ***A*** *and* ***four*** *other questions from Section* ***B****, on at least* ***three*** *of the prescribed textbooks.*
*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

---

## SECTION — A
## LANGUAGE — 50 Marks

**Question 1**

Write a composition in approximately **400** words in **Telugu** on any **ONE** of the topics given below :— [20]

ఈ క్రింది వానిలో ఏదేని ఒక అంశముపై సుమారు **400** మాటలతో వ్యాసరచన చేయుము :—

(i) సామాజిక చైతన్యం రావాలి అని ప్రతి ఒక్కరు అంటూ ఉంటారు. నీ దృష్టిలో సామాజిక చైతన్యం అంటే ఏమిటో తెలిపి దానిని సాధించడానికి చేపట్టవలసిన అంశాలను వివరిస్తూ ఒక సందేశాత్మక వ్యాసము వ్రాయుము.

(ii) పచ్చదనం-పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఒక వివరణాత్మక వ్యాసము వ్రాయుము.

(iii) మన దేశాన్ని వివిధ రంగాలలో ముందుకు నడిపించడంలో యువతరం బాధ్యత ఏమిటి? అన్న విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ ఒక చక్కటి వ్యాసము వ్రాయుము.

(iv) 'అతి స్వేచ్ఛ అనర్థాలకు మూలం' - దీనిని సమర్థిస్తూనో లేదా వ్యతిరేకిస్తూనో నీ అభిప్రాయములను తెలియజేస్తూ వ్యాసము వ్రాయుము.

(v) ఒక మంచి పుస్తకం మంచి మిత్రునిలా, గురువులా మనలను ప్రభావితం చేసి ఒక చక్కటి మార్గాన్ని నిర్దేశిస్తుంది. 'నాకు నచ్చిన ఒక మంచి పుస్తకం' - ఈ విషయముపై మీ అభిప్రాయాలను వ్యాసరూపంలో పొందుపరచండి.

---


© *Copyright reserved.*

(vi) ఈ దిగువ ఇచ్చిన వాటిలో ఏదైనా ఒక దానిని గూర్చి సొంతంగా కథను వ్రాయుము :-

(a) మరపు రాని మధుర స్మృతి

(b) ......నిన్ను క్షమించాను అన్న మాటలు వినగానే నా హృదయం ఎంతో తేలికైంది - అన్న మాటలతో అంతమగు ఒక కథ.

**Question 2**

Read the passage given below carefully and answer in **Telugu** the questions that follow, using your own words :—

ఈ క్రింది వచనమును జాగ్రత్తగా చదివి దానిని అనుసరించి ఇచ్చిన ప్రశ్నలకు నీ సొంత మాటలలో సమాధానములు వ్రాయుము :—

"వీరేశలింగం యుగ పురుషుడా! అవునా? కాదా? ఎవరిని యుగ పురుషుడనాలి? యుగ పురుషుని లక్షణాలేమిటి? వీరేశలింగం సమకాలీన సమాజాన్ని ప్రభావితం చేసిన మహా పురుషుడు. ఏ మాత్రం సందేహం లేదు. చెప్పిన దానిని చేసి చూపాడు. ఏనాడూ ఆత్మవంచన చేసుకోలేదు. తనలోని లోపాలను కూడా వెల్లడించుకొన్నాడు. తన బలహీనతలను గూర్చి ప్రస్తావించాడు. తాను దేనినైతే విశ్వసించాడో దాని కోసమే త్రికరణ శుద్ధిగా పాటుబడ్డాడు. స్వార్థమన్న దానిని దగ్గరకు చేరనివ్వలేదు. ధన విషయకారిగా, కీర్తి ప్రతిష్ఠలకు సంబంధించి స్వార్థాన్ని ఎప్పుడూ దూరంగానే ఉంచాడు. సన్నిహిత మిత్రులే అయినా వాళ్ళ లోపాలు వెల్లడి చేయడానికి ఏ సందర్భంలోనూ సంకోచించలేదు. నమ్మకాల విషయంలో ఏనాడూ ఎవ్వరితోను రాజీపడలేదు. ఉపేక్షించలేదు. సంఘానికి చెరుపు చేసే వాటిని క్షమించలేదు.

అగ్గిపెట్టెలు వాడుకలోకి రాకముందు నిప్పు ఎట్లా రాజేసుకొనేవారో తెలుసుకొంటే ఆశ్చర్యమనిపించక మానదు. అట్లానే నూరేళ్ళ క్రిందట పూటకూళ్ళమ్మ దండెం మీద తడి బట్టలు ఆరవేసి పూట కూటి భోజనానికి వచ్చే వాళ్ళకు అందించడం ఏ చిలకమర్తి నవలలో చదివితే ఆపుకొన్నా ఆగని నవ్వు వస్తుంది. మూడేళ్ళకు నాలుగేళ్ళకు ఆడపిల్లల పెళ్ళి చేయడం, వ్యక్తురాండ్రు కాకుండానే పెళ్ళి చేయాలని సాంప్రదాయ కుటుంబీకులు వెంపర్లాడడం అవన్నీ ఏనాడో గడిచిపోయిన గాథలైనాయి. వీరేశలింగం పుస్తకాల్లో వ్రాసిన విషయాలు కూడా ఈ రోజు మనకు విచిత్రంగానే కనిపిస్తాయి. నమ్మశక్యం కానట్లుగానే ఉంటాయి.

అదీగాక వీరేశలింగం గొప్ప బోధకుడేగానీ ప్రతిభాశాలియైన కళాకారుడు కాదు. ఆయన అనువాదాలు ఒక్కొక్క చోట చేయి తిరగని ప్రాథమికుడి రచనల్లా ఉంటాయి. ఔత్సాహికుడు ప్రథమ ప్రయత్నాలవలె ఉంటాయి. కానీ ఆయన వ్రాసిన మౌలిక రచనలట్లా ఉండవు. వాటిలో కూడా సంఘ సంస్కరణను గూర్చి ప్రస్తావన వచ్చిందా, ఆయనకు పూనకం లాంటిది వస్తుంది. సమయం సందర్భం పాత్రల వయస్సు ఔచిత్యం అన్నీ మరిచిపోతాడు.

ఆయన ఉపన్యాసాల, వ్యాసాల శైలి ఈనాటి శైలి ముందు బాగా వెనుకబడినదిగానే కనిపిస్తుంది. కొన్ని నవలలు ముడి సరుకే అని అనిపిస్తుంది. రాజశేఖర చరిత్రలాంటి నవలలు ఏవరైనా తిరిగి వ్రాస్తే బాగుండును. ఆయన నవ్యాంధ్ర వ్యాకరణం ఆసాంతం రచించి ఉంటే ఎట్లా ఉండేదో! మరి గ్రంథకర్తగా కాక వీరేశలింగం గొప్పదనం ఏమిటి? ఆయన వ్యక్తిత్వం చాలా గొప్పది కోటికొక్కరైనా ఉంటారో ఉండరో అటువంటి మూర్తిమంతం ఉన్నవాళ్ళు.

వీరేశలింగం సమకాలికులలో ఆయన కన్నా గొప్ప పండితులున్నారు, కవులున్నారు, సాహిత్యం మర్మం తెలిసిన రచయితలున్నారు. పరవస్తు వేంకట రంగాచార్యులు కొక్కొండ వేంకటరత్నం, వేదం వెంకటరాయ శాస్త్రి, శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రి, ధర్మవరం కృష్ణయ్య మొదలైన వాళ్ళంతా ఎన్నదగ్గవాళ్ళే. అటు తరువాత బయల్దేరిన తిరుపతి వేంకట కవులు కవిత్వంలోనూ పాండిత్యంలోనూ గొప్పవారే. అయితే వీరేశలింగం ఘనత ఎటువంటిది? గాంధీజీ ఘనత వంటిది. గాంధీజీ సమకాలికులలో మాత్రం మహామహులెందరు లేరు! అనర్గళంగా ఉపన్యసించ గలవారూ, ఆధ్యాత్మిక సంపన్నులూ, అతిశయించిన పాండిత్యం ఉన్నవాళ్ళు, త్యాగశీలురు ఎందరో ఉన్నారు. ఇక ధనవంతుల సంగతి చెప్పవలసిన పనిలేదు. మరి గాంధీ మహాత్ముడెలా అయినాడు? ఆయన ఉరుములు ఉరిమినట్లుగా, మెరుపులు మెరిసినట్లుగా ఉపన్యసించగల నేర్పరి కాడే? అయినా ఆసేతు హిమాచలం ఆయన మాట వ్యాపించింది. ఆయన వాక్కుకు ఎక్కడా లేని బలం వచ్చింది. అందరూ తలదాల్చి అనుసరించారు, ఆరాధించారు. ఎందువల్ల ఆయన ఇంతటి మహాత్ముడైనాడు? క్రీస్తు కన్నా గొప్ప విషయాలు బోధించాడా? బుద్ధుని కన్నా పరమార్థం విప్పి చెప్పాడా? లేదే? అయినా గాంధీజీ నాడు భారతదేశాన్ని అంతటినీ ప్రభావితం చేసాడు. దీనికి ఒక్కటే కారణం, త్రికరణ శుద్ధి, ఆయన స్వార్థ రహితుడు. దేనినైతే నమ్మాడో, చెప్పాడో దానినే అనుసరించి చూపాడు. గొప్ప ఆత్మబలంతో ఉద్యమం నడిపాడు. గొప్ప త్యాగి గాంధీజీ.

వీరేశలింగంలో కూడా ఇటువంటి త్యాగ గుణమే ఆయన్ను ఘనుణ్ణి చేసింది. ఆయన స్వార్థ రాహిత్యమే గొప్పవాణ్ణి చేసింది. మానవత్వంపై ఆయనకున్న ప్రగాఢ నమ్మకం, పట్టుదల ఆయన్ను మహాపురుషుణ్ణి చేసాయి. ఆయన ధైర్యానికి అవధులు లేవు. తనకు కొంచెమైనా ప్రయోజనం లేకపోగా, పైగా అష్టకష్టాలు అనుభవించవలసి వచ్చినా సామాజిక దురన్యాయాలను ఎదిరించి, పట్టుదలతో పోరాడి ఫలితం సాధించిన యుగ పురుషుడు వీరేశలింగం పంతులు.''

ప్రశ్నలు :–

(i) వీరేశలింగం పంతులుగారి వ్యక్తిత్వం ఎలాంటిది? [4]

(ii) వీరేశలింగం గారి సమకాలికుల పేర్లను తెలుపుము. [4]

(iii) ఏనాడో గడిచిపోయిన గాథలేవి? [4]

(iv) గాంధీజీ మహాత్ముడెలా అయ్యాడు? [4]

(v) వీరేశలింగం గారిని 'యుగ పురుషుడని' ఎలా చెప్పగలవు? [4]

**Question 3**

(a) Correct the following sentences and rewrite :— [5]

ఈ క్రింది వాక్యములను సరిచేసి వ్రాయుము :—

(i) పుస్తకం అస్త భూషనం అన్నట్లుగా

(ii) నా అచ్చరాలు వెన్నెలలో ఆడుకొనే అందమైన ఆడ పిల్లులు

(iii) దేవుడు వరమిచినా పూజారి వరమీయడనట్లు

(iv) ఆలోచన కాదు ఆరచన ముక్యం

(v) అతి వెగం ప్రయాదకరం

(b) Use the following idioms in sentences of your own to illustrate their meaning :— [5]

ఈ క్రింది జాతీయాలను నీ సొంత వాక్యములలో ఉపయోగింపుము :—

(i) తీగ లాగితే డొంకంతా కదిలినట్లు

(ii) ఏ ఎండకా గొడుగు పట్టు

(iii) దున్న పోతు మీద వర్షం పడ్డట్లు

(iv) తల తాకట్టు బెట్టు

(v) దేవునిపై భారం వేయు

## SECTION — B

## PRESCRIBED TEXTBOOKS — 50 Marks

*Answer **four** questions from this Section on at least **three** of the prescribed textbooks.*

నీవు చదివిన ఏదేని మూడు పుస్తకాలలో కనీసము ఒక్కొక్క పుస్తకం నుండి ఒక్కో ప్రశ్నను తప్పని సరిగా గ్రహించి మొత్తము నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

### GADYA MANDARAM

### గద్య మందారం

**Question 4**

"రాజుగారి దివాణంలోని ఉద్యోగులందరికీ అతనంటే అసూయ. కానీ అతన్నేమీ చేయలేక పోయారు. రాజు గారిచే తీసివేయబడిన రెండు లక్షల మంది సైనికులూ శత్రురాజుని ఆశ్రయించారు."

(i) పై వాక్యాలు ఏ గ్రంథము నుండి గ్రహింపబడినవి? రచయిత ఎవరు? ఆయన జీవిత కాలం ఏది? [1½]

(ii) దివాణంలోని ఉద్యోగులందరూ ఎవరిపై అసూయపడ్డారు? దానికి గల కారణాలను వివరింపుము. [3]

(iii) సోమశర్మను తమ గురువుగా ఉండమని ఎవరు ఎందుకు కోరారో విశదీకరింపుము. [3]

(iv) 'యుక్తాయుక్తాలు తెలుసుకోక ఉద్యోగములిచ్చు రాజునకు ఆపదలు వస్తాయి' అని చెప్పడానికి ఉదహరింపబడిన కథను విపులంగా తెలుపుము. [5]

**Question 5**

చార్లెస్ బ్రౌన్ దొరగారు చేసిన సాహిత్య సేవను గురించి కూలంకషంగా చర్చింపుము. [12½]

## Question 6

‘దీపమున్నప్పుడే ఇల్లు చక్కబెట్టు’కోవాలని విద్యా ప్రకాశనందగిరి స్వామి ఏ కథ ద్వారా తెలియజేసారో దానిని వివరింపుము. రచయిత అసలు పేరు ఏమిటి? ఆయన విద్యాభ్యాసం గురించి తెలుపుము. [12½]

**PADYA MANDARAM**

**పద్య మందారం**

## Question 7

‘‘తెలియని మనుజుని సుఖముగఁ
దెలుపందగు సుఖతరముగ దెలుపఁగ వచ్చున్
దెలిసిన వానిం దెలిసియుఁ
దెలియని నరుఁదెల్ప బ్రహ్మదేవుని వశమే.’’

(i) పై పద్యము ఏ గ్రంథములోనిది? కవి ఎవరు? ఏ శతాబ్దికి చెందినవారు? [1½]

(ii) పై పద్య భావమును నీ సొంత మాటలలో వివరింపుము. [3]

(iii) విద్య యొక్క విశిష్టతను విశదీకరింపుము. [3]

(iv) మహాత్ముల మైత్రి ఏ విధంగా చెక్కుచెదరక నిలిచి ఉంటుందో ఉదాహరణ పూర్వకంగా వివరింపుము. [5]

## Question 8

ద్రౌపది తన బాధను ఎవరికి ఏ విధంగా నివేదించుకొన్నదో వివరించి, పై పాఠ్య భాగమును రచించిన కవి ఎవరో తెలుపుము. [12½]

## Question 9

‘గబ్బిలం’ అను కావ్యాన్ని రచించిన వారెవరు? అందులో పంచముని దయనీయ స్థితిని పరమేశ్వరునికి ఏ విధంగా విన్నవించుకొన్నారు? అతను రచించిన ఖండ కావ్యాలు ఏవి? [12½]

## VARASATHVAM

### వారసత్వం (నవల)

**Question 10**

''మొదట్లో ఆయన తానే సాలీకుడుననీ దుర్గాంబ కోసం గూడు పన్నితే ఆమె అందులో చిక్కిందనీ అనుకొన్నాడు. కానీ అటువంటి ఉపమానాలు మనుషుల విషయంలో బెడిసి కొడతై. ఎప్పుడు ఎట్లాగో తానే పురుగై దుర్గాంబ గూట్లో చిక్కి అవసరమయ్యేసరికి చెయ్యి కాలు కదలించలేని స్థితిలో ఉన్నాడు.''

(i) అతను ఎవరు? అతని భార్యా పిల్లల పేర్లేమి? [1½]

(ii) అతను దుర్గాంబ గూట్లో ఎలా చిక్కుకొన్నాడు? [3]

(iii) రామదాసు చేసిన వ్యాపార కార్యక్రమాలేమిటి? [3]

(iv) సుదర్శనం యొక్క వ్యక్తిత్వమును వివరింపుము. [5]

**Question 11**

'శాస్త్రి' పాత్రను పై నవల ఆధారంగా చిత్రీకరింపుము. [12½]

**Question 12**

భాను, సరస్వతి పాత్రలను చిత్రీకరింపుము. [12½]

## DHARMA VIJAYAMU

### ధర్మ విజయము (నాటకము)

**Question 13**

''మనము ద్వైత వనమున కేగినచోఁ బాండవులను గవ్వించి కలహము పెట్టుకొందుమని మీ తండ్రిగారికి గట్టి నమ్మకము. అటు పిమ్మట బాండవుల వలన మనకు ఘోర విపత్తు సంభవించునని తీవ్ర భయము.''

(i) పై మాటలు ఎవరంటున్నారు? ఇక్కడ తండ్రిగా చెప్పబడిన వారెవరు? అతని పెద్ద కొడుకు పేరేమిటి? [1½]

(ii) ద్వైత వనమునకు ఎవరు ఎందుకు వెళ్ళాలనుకొన్నారు? సందర్భసహితంగా వివరింపుము. [3]

(iii) ద్రౌపది, భానుమతుల మధ్య జరిగిన సంభాషణా సారమును తెలుపుము. [3]

(iv) గంధర్వపతి చిత్రాసేనునకు దుర్యోధన సార్వభౌమునికి మధ్య యుద్ధమెందుకు జరిగినది? దాని పర్యవసానమేమి? [5]

**Question 14**

శకుని పాత్ర గుణశీలములను మీ నాటకమాధారంగా విశ్లేషింపుము. [12½]

**Question 15**

'ధర్మ విజయం' అను నాటకం యొక్క నామౌచిత్యమును విశదీకరింపుము. [12½]